## గొర్రెలకు మేకలకు మసూచి వ్యాధి నివారణ టీకాలు



**నేరడిగొండ జనవరి 19 ( ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని బోరిగం గ్రామంలో ఈరోజు నేరడిగొండ పశు వైద్య డాక్టర్, రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు గోట్ ఫాక్స్, మసూచి వ్యాధి నివారణ టీకాలను బోరిగం గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ చేతుల మీదుగా టీకాలను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ రాథోడ్ జీవన్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ, తమ తమ గొర్రెలకు మేకలకు పశువులకు గోట్ ఫాక్స్ మసూచి వ్యాధి నివారణ టీకాలు వేయించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఇందులో గ్రామ సర్పంచ్ రాథోడ్ దినేష్,గ్రామ ప్రజలు పశు వైద్య సిబ్బంది.డాక్టర్ రాథోడ్ జీవన్, వెంకన్న, కూన సురేష్ పాల్గొన్నారు.




# ప్రజాజ్యోతి

# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 20-1-2026 | పేజీలు: 16




# మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం

- "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా 261 మైనర్ వాహనాలు స్వాధీనం
- జిల్లాలో 260 మైనర్ డ్రైవింగ్ చేసిన వారి కుటుంబ సభ్యుల కు కౌన్సిలింగ్
- జిల్లాలో వారం రోజుల పాటు జరిగిన స్పెషల్ మైనర్ డ్రైవింగ్ డ్రైవ్
- వారం రోజులలో 261 వాహ నాలు స్వాధీనం
- ఈసారి మొదటి తప్పుగా కౌ న్సిలింగ్ ద్వారా విడిచి పెట్ట డం, ఇకనుండి తల్లిదండ్రులపై కేసు నమోదు
- మైనర్లు వాహనం నడపడం వ ల్ల ప్రమాదాలకు గురికావడం, ప్రమాదాలను గురిచేయడం జ రుగుతుంది
- 18 సం" పైబడిన లైసెన్స్ లేని వారు లైసెన్సును పొందాలి,
- తగిన సహాయం అందజేస్తాం :జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

12లో

# ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేస్తాం

అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

2లో







13లో

# రోడ్డు భద్రతా నియమాలను పాటించండి

- ప్రాణ నష్టాన్ని తగ్గించండి
- ఆదివాసీలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలి
- అరైవ్ అలైవ్ లో భాగంగా అవ గాహన
- ప్రజలు యువత గంజాయికి, గు డుంబాకు, మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలి
- ఆదిలాబాద్ రూరల్ మండలం బుర్కి గ్రామంలో ఉచితంగా 150 దుప్పట్ల పంపిణీ
- యువతకు స్పోర్ట్స్ కిట్స్ అం దజేత
- దుప్పట్ల పంపిణీకి సహకరించి న తెలంగాణ డెవలప్మెంట్ ఫో రం
- పాల్గొన్న 4 గ్రామాల ప్రజలు త్వరలోనే యువతకు జాబ్ మేళా బాల్య వివాహాలకు, మూఢన మ్మకాలకు దూరంగా ఉండాలి
- నఖిలీ బాబాలను నమ్మవద్దు
- ఎలాంటి వైద్య సమస్యలకైనా ప్రభుత్వ ప్రైవేటు, వైద్యులను సంప్రదించాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# రాష్ట్రంలో ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేస్తాం...

మంచిర్యాల, 19, జనవరి ( ప్రజా జ్యోతి ): రాష్ట్రంలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేస్తున్నామని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో 47 కోట్ల 11 లక్షలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్య శిక్షణను అందించి యువతకు ఉపాధి కల్పించడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచడంతో పాటు అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం జరుగుతుందని తెలిపారు. జైపూర్ పవర్ ప్లాంట్ ను విస్తరిస్తూ మరొక ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, తద్వారా ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 9 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరుగుతుందని, క్యాంటీన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాములు తయారు చేయడం, ఇతర వ్యాపారాలను నిర్వహించే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని, చెన్నూర్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకు వినియోగదారులకు ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ మున్సిపాలిటీ కి 30 కోట్లను మంజూరు చేసి నీటి ట్యాంకులు, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని



నిరంతరం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

**జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు......**

జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ఎంతో మంది తెలంగాణ ప్రజల ప్రాణత్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా దాదాపు 20 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసా, రైతు భీమా పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజల సంక్షేమం దిశగా కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, చెన్నూరు పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా సమీప ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదాయం చేకూరేలా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు..

## గోవుర్ గూడ భీమయ్యక్? దేవుడిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకుడు జువ్వాజీ అనిల్ గౌడ్

తిర్యాణి, జనవరి 19 (ప్రజా జ్యోతి): మండలం కైరిగూడ ఓపెన్ కాస్ట్ సమీపంలోని గోవుర్ గూడలో కొలువై ఉన్న భీమయ్యక్ దేవుడిని సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం, జాతరలో నిర్వహిస్తున్న వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను ఆయన సందర్శించారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షుడు ఆత్రం వినోద్ కుమార్, దుర్గం రవీందర్, , దేవాయిగూడ సర్పంచ్ మర్సుకొల జంగుబాయి, మాజీ సర్పంచ్ టేకం పగ్గు, రెబ్బెన మండల యూత్ అధ్యక్షుడు పూదారి సాయి, పార్వతి సాయి, నవీన్ గౌడ్, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఆరోగ్య సమస్యలతో మహిళ ఆత్మహత్య.

మందమర్రి, జనవరి 19(ప్రజాజ్యోతి ): పట్టణంలోని మార్కెట్ ఏరియా మొదటి జోన్?కు చెందిన సబ్బని విజయలక్ష్మి (53) సోమవారం తెల్లవారుజామున తన నివాసంలోని బాత్?రూమ్?లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆమె గతంలో తవక్కల్ పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఏడు నెలల క్రితం హైదరాబాద్?లో బ్రెయిన్ ఆపరేషన్ అనంతరం ఆరోగ్య సమస్యలతో మానసిక వేదనకు గురై ఉద్యోగానికి విరమించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆమె ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. భర్త సబ్బని శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## మంచిర్యాల జిల్లాలో 67 మంది ల్యాబ్ టెక్నీషియన్ల నియామకం



మంచిర్యాల,19, జనవరి ( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు ల్యాబ్ టెక్నీషియన్ ల నియామకం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మంచిర్యాల జిల్లాలో 67 మంది ల్యాబ్ టెక్నీషియన్ లను సోమవారం నియమించారు. ఇందులో 9 మంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధీనంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, 7 గురు వైద్య విధాన పరిషత్, 51 మంది ల్యాబ్ టెక్నీషియన్లు వైద్య కళాశాల జి జి హెచ్ కు నియమించడం జరిగినది. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ల్యాబ్ టెక్నీషియన్ లతో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత తగు సూచనలు ల్యాబ్ టెక్నీషియన్లు నిర్వర్తించవలసిన విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ జిల్లా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ టీ హబ్ సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, నియమింపబడిన ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో ఎస్ఐల బదిలీలు

మంచిర్యాల, 19, జనవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లాలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల ప్రకారం జైపూర్ ఎస్సై శ్రీధర్ రామకృష్ణాపూర్ కు, అక్కడి ఎస్ఐ భూమేష్ భూపాలపల్లికి బదిలీ అయ్యారు. అదేవిధంగా మందమర్రి ఎస్సై రాజశేఖర్ కోటపల్లికి, అక్కడ ఎస్ఐ రాజేందర్ రామగుండానికి బదిలీ అయ్యారు. భూపాలపల్లి నుంచి గోపతి నరేష్ మందమర్రి కి బదిలీపై వచ్చారు. బదిలీ అయిన ఎస్సైలు బదిలీ అయిన చోట బాధ్యతలను స్వీకరించనున్నారు.

# కాగజ్ నగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్**



**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** ఎల్లగౌడ్ తోటలో 30 పడకల నుండి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సీఎచ్సి పనులను కేజీబీవీ పాఠశాల కాగజ్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రాంగణం లో ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ మరియు జిల్లా అధికారులు అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ.. సిర్పూర్ నియోజక వర్గం చాలా వెనుకబడిన నియోజకవర్గం ఇక్కడ నివసిస్తున్న గిరిజనులకు పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని, ఈ ప్రజా ప్రభుత్వం కాగజ్ నగర్ మున్సిపాలిటీకి కోట్ల రూపాయల నిధులు కేటాయించిందన్నారు. ఇందిరా క్రాంతిపత మహిళకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిందని అన్నారు. సిర్పూర్ నియోజక వర్గ అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షులు ఆత్రం సుగుణ, జిల్లా అధికారులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి అంశము ఉద్యోగులకు విధి నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**
- **టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరణ**



**మంచిర్యాల, 19, జనవరి ( ప్రజా జ్యోతి ):** టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ, క్యాలెండర్ ను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆవిష్కరించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ కుమార్ దీపక్ టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ ని, క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా క్యాలెండర్, డైరీ చాలా బ్రహ్మాండంగా తయారు చేశారని ఇందులో పొందుపరిచిన ప్రతి అంశము ఉద్యోగులకు విధి నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని అదేవిధంగా మంచిర్యాల జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రాంకుమార్, తిరుపతి, అంజయ్య, కేజియా రాణి, పద్మ లత,నరేందర్, శ్రీధర్ రాజు సంయుక్త కార్యదర్శిలు సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్ లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్ చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్ కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్,కుమార్, మోసిన్, ప్రణవా నందు, సరిత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దూసుకుపోతున్న ప్రజాజ్యోతి కథనాలు

**సత్య మార్గంలో ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక**

**(జిల్లా ఇంచార్జ్ మంత్రి,జిల్లా కలెక్టర్,తదితర నాయకుల చేతుల మీదుగా ప్రజాజ్యోతి దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ)**



**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** దేనికి తగ్గని నైజం,సూటిగా వార్తలు రాసే పట్టుదల, ప్రజల సమస్యలకు,కథనాలకు ప్రాముఖ్యతను ఇచ్చే నైపుణ్యం కలిగిన ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్‌ను ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, వివిధ,తదితర నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.వాంకిడి మండల రిపోర్టర్ భీంరావు, జిల్లా క్రైం ప్రతినిధి జాడే కిషోర్,జిల్లా ప్రతినిధి సతీష్ గౌడ్,ఆసిఫాబాద్ టౌన్ రత్నం తిరుపతి, ఆసిఫాబాద్ ఆర్సీ కృష్ణపల్లి సురేష్ ఉన్నారు. ప్రజాజ్యోతి 2026 క్యాలెండర్ ఆవిష్కరణతో స్థానికంగా సందడి నెలకొంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రజాజ్యోతి పత్రిక నిరంతరం జిల్లాలో అనేక వార్తలతో ముందంజలో ఉందన్నారు. ప్రజల సమస్యలను ఎజెండగా ప్రచురించడంలో ప్రజాజ్యోతి పత్రిక బేస్ అన్నారు. ప్రజాజ్యోతి పత్రికలో వచ్చిన కథనాలను, వార్తలను అనుదినం ప్రజలు, నాయకులు, ఉన్నతాధికారులు చూస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను చదవాలంటే ఎక్కువగా ప్రజాజ్యోతి పత్రికను చదవాలని పలువురు ఆకాంక్షించారు. సత్య మార్గంలో ప్రజాజ్యోతి పత్రిక పాత్ర కీలకంగా ఉంటుందని స్థానికులు కొనియాడారు. ప్రజాసేవకు ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక అలుపెరుగని కలాం అన్నారు. ప్రజా సేవకు ప్రజాజ్యోతి పత్రిక కట్టుబడి ఉండటాన్ని కొంతమంది నాయకులు ప్రశంసించారు. సామాన్య, నిరుపేద, పేద మధ్యతరగతి ప్రజలకు సమాచారం అందించే ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక పాత్ర ముఖ్యమైనదని పాఠకులు కొనియాడారు. ప్రజాజ్యోతి పత్రిక ద్వారా ప్రజలతో మరింత సన్నిహితంగా,ప్రజల సమస్యలను ప్రచురించలని అనేక



## మండలంలో మంత్రి పర్యటన కస్తూరిబా బాలిక హాస్టల్‌లో అదనపు గదుల ప్రారంభం

**కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జనవరి 19 :** వాంకిడి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహంలో నిర్మించిన అదనపు గదులను ఉమ్మడి జిల్లా ఇన్?చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ఘనంగా ప్రారంభించారు. బాలికల విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వసతి సౌకర్యాల అభివృద్ధి ద్వారా విద్యార్థినులకు మరింత అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విటల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని మాట్లాడారు. బాలికల విద్యే సమాజ అభివృద్ధికి పునాదని, హాస్టల్?లలో మౌలిక వసతులు మెరుగుపడటం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులకు మంచి భవిష్యత్ ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పాలన యంత్రాంగం అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. అదనపు గదుల ప్రారంభంతో హాస్టల్?లో విద్యార్థినుల వసతి సమస్యలు తీరనున్నాయని అధికారులు తెలిపారు.

## సిర్పూర్(టి)మాకిడి సెక్షన్ పరి ధిలో పులిదాడిలో చనిపోయిన పశువుల యజమానులు బెం దారే రామయ్య, జెల్లా స్వామి

**రేంజ్ అధికారి ఎం. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నష్టపరిహారం అందజేత ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మోహన్**

**జనవరి 19, సిర్పూర్(టి)నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని మా కిడి సెక్షన్ పరిధిలో పులి దాడిలో చనిపోయిన పశువుల యజమానులకు నష్ట పరిహారం ఇవ్వడం జరిగిందని మాకిడి సెక్షన్ అధికారి మోహన్ తెలిపారుఅనంతరం మాకిడి సెక్షన్ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ.. రేంజర్ ఎం ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పులి దాడిలో చనిపోయిన పశువుల యజ మానులు చీలపల్లి గ్రామస్తులైన బెందారే రామయ్య, జెల్లా స్వామి లకు ఇద్దరికీ చెరో 5,000 వేల రూపాయలు నష్టపరిహారం క్రింద మొత్తం10,000 వేల రూపాయల ను ఇచ్చామని తెలిపారు. పులి దాడిలో పశువులు చనిపోయిన గాయపడ్డ వెంటనే ఫారెస్ట్ అధికా రులకు సమాచారం అందించాలని తెలిపారు.ప్రజలు అదేవిధంగా పశువుల కాపారులు దట్టమైన అడవి ప్రాంతంలో అనుమతి లేనిది వెళ్లకూడదని అన్నారు. వన్యప్రాణులను వేటాడితే కఠిన మైనచర్యలు తప్పవని తెలిపారు.

అడవి జంతువులను వేటాడిన గాయపరిచిన అనిమల్ ఆక్ట్ ప్రకారం కేసును నమోదు చేస్తా మని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పులి దాడిలో మరణించిన పశువుల యజమానులు పాల్గొన్నారు.




# స్పదించండయ్యా...సారు...ఆ ఉద్యోగిలో లోటుపాట్లు ఉన్నాయి:శ్రీనివాస్

**జూనియర్ అసిస్టెంట్ పై మళ్ళీ కలెక్టర్ కు పిర్యాదు**

**ఇంతకు ముందు పిర్యాదు చేసిన ఫలితం శూన్యం**

**5 నెలల నుంచి పిర్యాదు పెండింగ్:ఫిర్యాదు దారుడు శ్రీనివాస్**





**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన ఎమ్మార్వో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై ఫిర్యాదు దారుడు శ్రీనివాస్ కలెక్టర్ కి పిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆ జూనియర్ అసిస్టెంట్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన వారని అన్నారు. తండ్రి మరణానంతరం విఆర్ఏ గా కారుణ్య నియామకం ద్వారా రెబ్బెన ఎమ్మార్వో ఆఫీస్ లో విధుల్లో చేరని తెలిపారు.తదునంతరం ఆ జూనియర్ అసిస్టెంట్ ఓపెన్ ఇంటర్,డిగ్రీ పూర్తి చేశారని పేర్కొన్నారు. ఆ తరువాత తెలంగాణ ప్రభుత్వం చాలా కాలంగా ఎమ్మార్వో ఆఫీస్ లలో పని చేస్తున్న విఆర్ఏ లకు విద్య అర్హతలకు అనుగుణంగా రెగ్యులర్ చేస్తూ ఉద్యోగం ఇచ్చారన్నారు.ఈ విధంగా రెబ్బెన ఎమ్మార్వో ఆఫీస్ లో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పొందరని భావించారు. అతనికి చదవడానికి వచ్చిన,రాయడానికి,ఫైల్స్ మూవ్ చేయడానికి సంకోసిస్తారని, లోటుపాట్లు ఉన్నట్లు ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయని ఆరోపించారు.ఆ జూనియర్ అసిస్టెంట్ ని చాలా కాలంగా అదే ఆఫీసులో పని చేస్తున్న,అవినీతి అక్రమాలు చేస్తున్నరని ప్రజల నుంచి ఆరోపణలు, విమర్శలు వస్తున్న వేరే చోట బదిలి చేయటం లేదనే ఆరోపణలున్నాయని ఫిర్యాదు దారుడు శ్రీనివాస్ అనే యువ రైతు మరియు ఆర్టీఐ ఆక్టివిస్ట్ జానయ్య ఎమ్మార్వో ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ అక్రమంగా రేషన్ కార్డ్ కలిగి ఉన్నారని ఆరోపించారు. చాలా కాలంగా ఒక్క చోటనే పని చేస్తున్నారని, అక్రమంగా ఇన్కమ్ సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. మరియు కిష్టాపూర్ గ్రామంలో 3.00 ఎక్కరాముల ప్రభుత్వ భూమిని పట్టా చేసుకున్నారని ఆసిఫాబాద్ కలెక్టర్ కి ఇంతకు ముందు పూర్తి ఆధారాలతో పిర్యాదు చేసిన పై అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. మళ్ళీ సోమవారం జరిగిన ప్రజా గ్రీవెన్స్ లో కలెక్టర్ కి పిర్యాదు చేసారని తెలిపారు.కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు స్థితి గురించి అడిగితే ప్రాసెస్ లో ఉంది అని చెప్తున్నారన్నారు. కాని నాలుగు నెలలు అయినా అతనిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అదికారులు స్పందించి వేగంగా చర్యలు తీసుకోవాలని,విచారణ జరిపించాలని ఫిర్యాదు దారుడు దుర్గం శ్రీనివాస్ కోరుతున్నారు.

# మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ

**మంచిర్యాల, 19, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో కీ.శే.కొక్కిరాల రఘుపతి రావు గ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దడపడుచు అండా-దండా మన సాగరన్న పేరున బతుకమ్మ చీరలను సోమవారం పంపిణీ చేశారు .మంచిర్యాల నియోజకవర్గం లక్షెట్టిపేట మండలంలోని చందారం, దౌడపల్లి, పాతకొమ్ముగూడెం, కొత్త కొమ్ము గూడెం, వెంకట్రావుపేట, కొత్తూరు, ఎల్లారం మరియు దండేపల్లి మండలంలోని ముత్యంపేట , రెబ్బనపల్లి, కోర్విచెల్మ, చింతపల్లి గ్రామాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆడపడుచు లందరికీ పి ఎస్ ఆర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల స్వరంచుల, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వానికి ప్రతీకగా 25 దుప్పట్ల పంపిణీ

**కూటికెల ఆనంద్ రావు సేవా కార్యక్రమం**

**కేరమేరి జనవరి 19 ప్రజా జ్యోతి :** నిరుపేదల కష్టసమయంలో అండగా నిలవడమే నిజమైన సమాజ సేవ అని సిఐటియు మండల కన్వీనర్ కూటికెల ఆనంద్ రావు అన్నారు. మండలంలోని కేళి (కే) కోలాంగూడా గ్రామంలో సోమవారం ఆయన సొంత సౌజన్యంతో 25 నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ మధుకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటికెల ఆనంద్ రావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తన ఆధ్వర్యంలో నిరంతరం వివిధ రూపాల్లో సామాజిక సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవీయ విలువలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. చలికాలంలో పేదలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐ మధుకర్ మాట్లాడుతూ సమాజ హితానికి తోడ్పడే ఇటువంటి సేవా కార్యక్రమాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సహకరిస్తుందని అన్నారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యతతో పాటు సామాజిక బాధ్యత కూడా అని పేర్కొంటూ, ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చోలే నాగనాథ్, ఉప సర్పంచ్ ఎల్, లింబాజీ మాజీ సర్పంచ్ సంగ్రామ్ ఎర్రవార్, ఫోషం మాణిక్ రాజు, గణేష్ లాల్, గ్రామ పటేల్తో పాటు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ సేవా కార్యక్రమం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు కొనియాడారు.



# బంబరలో విద్యుత్ అరాచకం ఏ ఈ నిర్లక్ష్యమే మూలం, ప్రజలపై లైన్మాన్ దురుసు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జనవరి 19:** వాంకిడి మండలంలోని బంబర గ్రామంలో విద్యుత్ శాఖ అరాచకానికి సహాయ ఇంజనీర్ (ఏఈ) నిర్లక్ష్యమే కారణమని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. వినియోగదారులపై లైన్మాన్ దురుసుగా వ్యవహరిస్తూ, ముందస్తు నోటీసు లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నా, ఏఈ పూర్తిగా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ప్రశ్నించిన వినియోగదారుడిని ఉద్దేశించి, “విద్యుత్ తీస్తే చచ్చిపోతారా?” అంటూ లైన్మాన్ మాట్లాడిన ఘటనను ఏఈ దృష్టికి తీసుకెళ్లినా, ఎలాంటి చర్యలు లేకపోవడం అధికార బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఏఈ మౌనం కారణంగా లైన్మాన్ల అహంకారం పెరిగిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే ఏఈపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోకపోతే, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు, ప్రజా ఆందోళన కార్యక్రమాలకు వెనుకాడబోమని బంబర గ్రామస్తులు స్పష్టమైన అల్టిమేటమ్ జారీ చేశారు.

# జిల్లాలో విద్యా, వైద్యం, రోడ్డు,తదితర సౌకర్యాలు కల్పించాలి

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా విద్యార్థిని,విద్యార్థులకు సరైన విద్య అందుకు చదువుకు దూరమవుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ దుర్గం దినకర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,గొడిసెల కార్తీక్, గెడం టీకానంద్ జిల్లా కమిటీ సభ్యులు, దుర్గ నిఖిల్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అన్నారు.ఆసిఫాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉన్నంత విద్య కోసం ఇతర జిల్లాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి ఉంది, సాంకేతిక విద్యలేక ఇతర జిల్లాలో వెళ్లి లక్షలలో ఖర్చులు పెట్టుకొని చదువుతున్న పరిస్థితి, పేదవాడికి సరైన విద్య ఉండడం లేదు, బడుగు బలహీన వర్గాలు విద్యకు దూరమవుతున్నారు. ఈ జిల్లాలో సరైన వైద్యం అందక చాలామంది అనారోగ్య పాలై చనిపోతున్నరూ మెరుగైన వైద్య సౌకర్యాలు అందక రోగులు ప్రవేట్ ఆసుపత్రులలో ఖర్చు పెట్టి వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రాణాలు పోతున్న సంఘటనలు ఉన్నాయి,అంతే కాకుండా జిల్లా ఆసుపత్రిలో కోట్ల రూపాయల పరికరాలు వచ్చి ఉన్నప్పటికీ టెక్నీషియన్ లేక అవి ప్రజలకు ఉపయోగపడటం లేదు..జిల్లా ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్యులను భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందే విధంగా చూడాలని జిల్లాలో మారుర ప్రాంతాలకు రోడ్డు సౌకర్యాలు లేక రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాకు విద్యా వైద్యం రోడ్డు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నామన్నారు. ఆసిఫాబాద్ మండలం గుండి, అప్ప పెల్లి, తుంపెల్లి,వాంకిడి మండలం కనర్ గం కెరమేరి మండలం ఆనారపల్లి గ్రామలకు గల వాగులకి వంతెనలు నిర్మించారు. వాంకిడి మండలం ఖిరిడి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి. బిసి పోస్ట్మెట్రిక్ బాలికల వసతిగృహాన్ని ప్రారంభించాలి. డిఎడ్ కళాశాలకి సౌకర్యాలు కల్పించి అడ్మిషన్లు ప్రారంభించాలి. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలి. పాలిటెక్నిక్ ఐటిఐ ప్రభుత్వ కళాశాలని ఏర్పాటు చేయాలి.రెగ్యులర్ విద్య శాఖ అధికారిని నియమించాలని పేర్కొన్నారు.



# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క



**మంచిర్యాల, 19, జనవరి ( ప్రజా జ్యోతి ):** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క తెలిపారు . ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని, మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ చేపడతామని, అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలు చేతబడి బాణామతి మూఢనమ్మకం

**జన్నారం ఎస్సై అనూష,**



**జన్నారం :** మంత్రాలు చేతబడి బాణామతి మూఢనమ్మకమని ఎస్సై అనూష భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా డీసీపీ సూచనలతో ఏసీపి ఆధ్వర్యంలో లక్షెటిపేట సీఐ సమక్షంలో జన్నారం మండలంలోని దర్మారం గ్రామంలో సోమవారం జన్నారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కళా బృందం మరియు భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో మూఢనమ్మకాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన సైన్స్ యుగంలో మూఢనమ్మకాల నమ్మడం దురదృష్టకరమని, కొంత మంది మంత్రాల నెపంతో అమాయకులను ఆసరాగా చేసుకుని పబ్బం గడుపుకొంటున్నారని అన్నారు. మంత్రాలు, చేతబడి, బాణామతి పేరుతో దొంగ స్వాములు, భూతవైద్యులు ప్రజల అమాయకత్వం, ఆసరా చేసుకుని మోసం చేస్తున్నారని అన్నారు. మూఢనమ్మకాలను వదిలిపెట్టి పిల్లలని ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. నోట్లో మంటలు లేపడం, పచ్చి వేపాకులపై నీళ్లతో మంటలు లేపడం, ఇనుప చువ్వ నాలుకకు గుచ్చుకోవడం, ఇసుకలో నుండి నానాలు తీయడం, నీటితో మంటలు సృష్టించడం లాంటి ప్రదర్శనలు నిర్వహించి వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెడ్మ మారుతి, ఉపసర్పంచ్ దుర్గ మహేందర్, పోలీస్ కళాబృందం , గ్రామస్తులు పాల్గొన్నారు

# కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ పై హెచ్ఎంఎస్ యూనియన్ సమావేశం

**మంచిర్యాల, 19, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి కల్వకుంట్ల కవిత తాను పార్టీ ఏర్పాటు చేయబోయున్నట్లు ప్రకటించడం తో సర్వత్రా చర్చ మొదలు అయింది. కల్వకుంట్ల కవిత హెచ్ఎంఎస్ జాతీయ యూనియన్ కు సింగరేణి పరంగా గౌరవ అధ్యక్షురాలు కావడం తో ఆమె ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీకి సింగరేణికి సంబంధించిన అన్ని విషయాల పై గోదావరిఖనిలో హెచ్ఎంఎస్ కేంద్ర కార్యాలయంలో సోమవారం హెచ్ఎంఎస్ నాయకులు సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద పాల్గొని అన్ని విషయాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ భువన చంద్ర, కోశాధికారి దుర్గం శ్రీనివాస్ ,ఆర్ జీవన్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్, బ్రాంచ్ నాయకులు సతీష్, క్రాంతి, సెంట్రల్ కమిటీ నాయకులు వంశీ, శ్రీకాంత్ రెడ్డి, సందీప్ గౌడ్, అనిల్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు .



# ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ



**కొమురం భీం జిల్లా ప్రతినిధి జనవరి 19 ప్రజా జ్యోతి:** కొమరం భీం జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి పర్యటనలో భాగంగా వాంకిడి మండలంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక నిత్యం పేద ప్రజల పక్షాన ప్రత్యేక గొంతుకగా ప్రజా సమస్యల పరిష్కార దిశకు నిరంతరం కృషి ఎంతో సంతోషకరం ప్రజల గొంతుకే ప్రజా జ్యోతి అని కొనియాడుతూ మరింతగా పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తూ నిత్యం ప్రజా సేవలో ముందు వరుసలో ఉండాలని కోరారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విటల్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీరా శ్యాం నాయక్. జిల్లా పాలన యంత్రాంగం ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బైరగోని సతీష్ గౌడ్.. ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక పాత్రికేయులు రత్నం తిరుపతి . కృష్ణ పెల్లి సురేష్. దుర్గం భీమ్రావు. జాడే కిషోర్. నూతన సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన



**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 19 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని వాంకిడి మండలం బెండార గ్రామం వద్ద రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ పాల్గొన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ పాఠశాల ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా అత్యాధునిక వసతులతో ఈ విద్యాసంస్థను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెరమేరి యువకుడు బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపిక: గ్రామంలో హర్షం



**కెరమేరి, జనవరి 19:ప్రజా జ్యోతి:** కెరమేరి మండలం కేళి కె గ్రామానికి చెందిన యువకుడు రంజిత్ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (దీూఖీ) కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కావడం తో గ్రామంలో సంబరాలు ఊరటలేదు. గ్రామ సర్పంచ్ చోలే నాగనాథ్ స్వయంగా రంజిత్ కు శాలువా ఊహించి ఘనంగా సన్మానం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, “గ్రామ యువత ఉద్యోగ సాధనలో ముందుకొచ్చినందుకు గర్వంగా ఉంది. రంజిత్ భవిష్యత్తులో దేశ సేవలో మరింత ఉన్నత స్థాయికి చేరాలని మనందరం కోరుకుంటున్నాం” అని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థులు ఈ ఘన సందర్భంలో హర్షం వ్యక్తం చేస్తూ, రంజిత్‌ను ఉత్సాహంగా అభినందించారు. ఈ ఘట్టం రంజిత్ మరియు తన కుటుంబం కోసం జీవితంలో స్మరణీయ ఘన ఘడియగా నిలిచింది.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 19, జనవరి ( ప్రజా జ్యోతి ):** నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లా లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు సోమవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తూ పంచాయత వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ తయారీ, ఖాతాల నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, డిజిటల్ సర్వీసులు, ప్రజాసేవలో పారదర్శకత, బాధ్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమానత్వం, స్వచ్ఛ భారత్, హరిత హారం, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రజలతో సంబంధాలు వినతులు,



ఫిర్యాదుల పరిష్కారం, గ్రామస్థాయిలో నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం జరుగుతుందని, గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు శిక్షణ తోడ్పడుతుందని, సంబంధిత మండలాలకు చెందిన సర్పంచ్ లు నిర్ణీత తేదీ, సమయం, స్థలం లో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, చెన్నూర్, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపురావు, అనిల్, శ్రీనివాస్, పి. వెంకటేష్, మహేష్, పంచాయితీ కార్యదర్శులు, డి. పి. ఎం. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఘనంగా సింగరేణి సి.ఐ.టి.యు,17వ రాష్ట్ర మహాసభలు.



ఫిబ్రవరి 12న సమ్మెకు పిలుపు.

**మందమర్రి, జనవరి 19(ప్రజాజ్యోతి ):** మందమర్రి పట్టణ కేంద్రంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ( సీఐటీయూ) ఆధ్వర్యంలో 17వ రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ మహాసభల్లో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, 10 నుంచి 12 కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణి సంస్థ మనుగడే ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొత్త గనుల కేటాయింపుల్లో జరుగుతున్న అన్యాయాలను తీవ్రంగా ఖండించారు. మహాసభల్లో ఆమోదించిన ప్రధాన తీర్మానాల్లో సింగరేణిపై కేంద్ర ప్రభుత్వ ఆజమాయిషీని నిలిపివేయాలని, కొత్త గనుల కేటాయింపులో జరుగుతున్న వివక్షను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. కార్మికుల సొంతింటి కల నెరవేర్చేందుకు నివాస సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచడంతో పాటు కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని తీర్మానించారు. అలాగే నిలిపివేసిన వైద్య మండలిని వెంటనే పునరుద్ధరించాలని, కార్మికులకు రావాల్సిన ఆదాయపు పన్ను మినహాయింపులు మరియు పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉక్కు లాంటి పోరాటం చేస్తామని నాయకులు ప్రకటించారు. ఢిల్లీలో రైతులు నిర్వహించిన ఉద్యమ స్ఫూర్తితో ఫిబ్రవరి 12న సమ్మె నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోరాటంలో కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభల సందర్భంగా రాబోయే మూడేళ్ల కాలానికి సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా భూపాల్, అధ్యక్షులుగా మంద నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల రాజారెడ్డి ఎన్నికయ్యారు. కోశాధికారిగా సాయి రెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శిగా అల్లి రాజేందర్ బాధ్యతలు స్వీకరించారు. మందమర్రి విభాగం నుంచి ఎస్. వెంకటస్వామి ఉపాధ్యక్షుడిగా, ఎల్. సత్యనారాయణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.మహాసభల ముగింపులో మందమర్రి విభాగ నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన కార్యకర్తలు, ప్రతినిధులకు విప్లవాభినందనలు తెలిపారు.



# మొహర్లే తిరుపతి చేతుల మీదుగా మంత్రికి ఘన సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 19 ప్రజా జ్యోతి:** జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును జైతపూర్ గ్రామపంచాయతీ గ్రామ అధ్యక్షుడు మొహర్లే తిరుపతి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రివర్యులు గ్రామ అభివృద్ధికి అందిస్తున్న సేవలకు, ప్రజా సమస్యలపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో జైతపూర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించడంతో పాటు, గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంపై మొహర్లే తిరుపతి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా ప్రజల సంక్షేమానికి మంత్రివర్యులు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ ఘన సన్మానం మంత్రికి ఉన్న ప్రజాభిమానాన్ని, గౌరవాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది. కార్యక్రమం ఆనందరావు ,సంతోష్ , శ్యామ్ రావు మహేష్, గిర్మాజీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నవేగూడ లో గొర్రెలకు , మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**వాంకిడి,జనవరి 19(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రంలోని నవేగూడ గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు , మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ బండరే మురళీదార్ గారు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. గొర్రెలు , మేకలకు ఆరోగ్య పరిరక్షణకు చర్మ వ్యాధి నివారణ టీకాలు ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, శ్రీకాంత్ పాల్గొని గొర్రెలకు , మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు. అలాగే గ్రామస్తులు మోహన్ , శంకర్ , తదితరులు పాల్గొన్నారు..



# టిఆర్ఎస్ డి పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆదేశాల మేరకు

**కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ సింబల్ టెలి ఫోన్ గుర్తు బిఫామ్ తో 30 వార్డుల నుండి**

**పోటీ చేయాలనుకునే ఆసక్తి ఉత్సాహం ఉన్న అభ్యర్థులు ఈనెల 20 తేదీ లోపు సంప్రదించాలి**

**రాష్ట్ర సహాయక కార్యదర్శి కదారి శ్రీనివాస్,ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఉప్పరి నాగేష్**




**జనవరి 19, సిర్పూర్(టి)నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర సహాయక కార్యదర్శి కదారి శ్రీనివాస్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి ఉప్పరి నాగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం లో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనా రాయణ ఆదేశాల మేరకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ముఖ్యంగా స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలో 30 వార్డుల కు కౌన్సిలర్లుగా పోటీ చేయాలను కునే ఆసక్తి ఉత్సాహం ఇంట్రెస్ట్ గా ఉన్న అభ్యర్థులకు టీఆర్ఎస్ (డి) పార్టీ ముందస్తు మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధం చేస్తుందని అన్నారు. వచ్చిన వారికి తమ పార్టీ టెలిఫోన్ గుర్తుతో బీఫాంలు అందజేస్తామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశవాహులకు పార్టీ ఆహ్వానిస్తుందని అన్నారు. పోటీచేయాలనుకునే ప్రతి ఒక్కరు ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటల లోపు ఈక్రింది సెల్ నం బర్లు:80998 43984/ 9403 614372 పై తమ దరఖాస్తులను అందజేయాలని ఈ దరఖాస్తుల ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణకు పంపించి పార్టీ సింబల్ టెలిఫోన్ గుర్తుతో బిఫాం టికెట్లు అందజేస్తామని అన్నారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర సహాయక కార్యదర్శి కదారి శ్రీనివాస్,ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇన్చార్జి ఉప్పరి నాగేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఉప్పరి నాగేష్ తీవ్రంగా విమర్శించారు.ఈ పార్టీ ద్వారా పోటీ చేయాలనుకున్న అభ్యర్థులకు పూర్తి మద్దతు తెలుపుతామని అన్నారు. పార్టీ వ్యవస్థాపకులు నరాల సత్యనా రాయణ తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్య క్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి దుర్గం మారుతి,విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాటే రవీందర్,జిల్లా కోశాధికారి నాగోషి మొండి, సహాయక కార్యదర్శి వెంకటేష్, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ బాధ్యతలతో...ప్రజల్లో ఆశలు

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కె. హరిత.జిల్లా అభివృద్ధికి, ప్రజల వినతులను స్వీకరించి సత్వరా సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. నూతన కలెక్టర్ బాధ్యతలతో జిల్లాలో తీరని సమస్యలకు,అభివృద్ధికి ప్రజలు ఎదురు ఆశలు పెట్టుకున్నట్లు సమాచారం. నూతన కలెక్టర్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నట్లు తెలుస్తోంది.. నూతన కలెక్టర్ పాలన అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా వాసుల్లో నెలకొన్న ఆశలకు పరిష్కారం అందుతుందని వారు భావిస్తున్నారు.జిల్లాలో అనేక సమస్యలు కూరుకుపోయి, ఉన్నాయని వాటికి బాటలు నూతన కలెక్టర్ వెయ్యాలని ప్రజలు ఆశిస్తున్నారు.నూతన కలెక్టర్ బాధ్యతలు చేపట్టడంతో జిల్లాలో సరికొత్త అభివృద్ధి బాటగా వాతావరణం జిల్లాలో నెలకొంది.





## ప్రసాద్ అన్న క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ టికెట్ దరఖాస్తుల సందడి

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రసాద్ అన్న క్యాంప్ కార్యాలయంలో 1వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ టికెట్ కోసం కట్మార్ భీమ్రావు గారు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ కొక్కిరాల విశ్వప్రసాద్ రావు గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు దాదా, ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాసదే చరణ్, చునర్కర్ దీపక్, మాజీ ఏఎంసీ చైర్మన్ మునీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అసద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రఫిక్, తన్ను, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు ఎండీ ఆసిఫ్ అలీ, షేక్ సలీం, గోపాల్ నాయక్, శివప్రసాద్ నాయక్, మాజీ సర్పంచ్ సెండే దత్తు, ఎండీ బబ్లు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీని బలోపేతం చేసే విధంగా అర్హత, సేవాభావం ఉన్న నాయకులకుం అవకాశం కల్పించాలని సూచించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.



## మంత్రి రాకతో... జిల్లాలో అభివృద్ధికి బాటలు

**మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన:ఎమ్మెల్యే**

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మి, రాష్ట్ర ఎక్సైజ్ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి తొలుత వాంకిడి మండలంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణంతో పాటు పలు శంకుస్థాపనల అనంతరం ఆసిఫాబాద్ పట్టణంలో నర్సింగ్ కళాశాల భవన ఏర్పాటుకు వారు భూమిపూజ మరియు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు మండలాల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.మంత్రి రాకతో జిల్లాలో అభివృద్ధికి బాటలు పడ్డాయని ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో పలు అంశాలపై, సమస్యలపై వినతి పత్రాలతో సమస్యలు తీరుతామని, జిల్లాలో అభివృద్ధికి బాటలు పడుతాయని పలువురు జిల్లా వాసులు భావిస్తున్నారు.

## కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల గణన కార్యక్రమం

**జన్నారం,జనవరి19(ప్రజాజ్యోతి) :** కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఈ నెల ఇరవై తేది నుండి ఇరవై ఐదు తేదీ వరకు మొత్తం ఆరు రోజులు జన్నారం అటవీ డివిజన్ లోని ఇందన్ పల్లి,జన్నారం, తాళ్ళపేట అటవీ రేంజ్ ల పరిధి లోని మొత్తం నలభై అటవీ బీట్లలో అఖిల భారత పులుల గణన కార్యక్రమం నిర్వహిస్తామని ఎఫ్డీవో రామ్మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత పులుల గణన కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారులు, ఉప అటవీ రేంజ్ అధికారులు, అటవీ సెక్షన్ అధికారులు, అటవీ బీట్ అధికారులు, ఎనిమల్ ట్రైగర్ ట్రాకర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా పులుల గణనతో పాటు ఇతర మాంసాహార జంతువులు, శాకాహార జంతువుల గణన, చెట్లు, పొదలు, గుల్మాలు, గడ్డి జాతుల వివరాలను నమోదు చేస్తామని, శాకాహార జంతువులైన జింకలు, దుప్పులను రెండు కిలోమీటర్ల సరళ రేఖీయంగా మూడు రోజుల్లో ఆరు సార్లు పన్నెండు కిలోమీటర్లు నడిచి లెక్కిస్తామని, మాంసాహార జంతువులను ప్రతీ బీటులో పదిహేను కిలోమీటర్లు నడిచి వాటి పాదముద్రలు, మలాన్ని గుర్తించడం ద్వారా వాటి ఉనికిని, సంఖ్యను రికార్డు చేస్తారని,రాబందులు, ఇతర పక్షి జాతులను కూడా గుర్తిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నగరం సహా వివిధ నగరాలు మరియు ప్రాంతాల నుండి వచ్చిన పర్యావరణ మరియు వన్యప్రాణి ప్రేమికులు స్వచ్ఛంద వాలంటీర్లుగా పాల్గొంటారని తెలిపారు.




# ప్రజా సమస్యలకు అద్దం పట్టే ప్రజా జ్యోతి మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 19 ప్రజా జ్యోతి:** ప్రజల గళాన్ని ప్రభుత్వానికి చేరవేస్తూ, ప్రజా సమస్యలకు అద్దం పట్టే పాత్రను ప్రజా జ్యోతి పత్రిక నిర్వర్తిస్తోందని ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వాంకిడి మండలంలో ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభంగా కీలక బాధ్యత నిర్వహిస్తోందని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే ధైర్యం, ప్రజల బాధలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడమే నిజమైన జర్నలిజమని అన్నారు. ఆ బాధ్యతను ప్రజా జ్యోతి పత్రిక నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల సమస్యల నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అంశాల వరకు ప్రజా జ్యోతి నిరంతరం ప్రజల పక్షాన నిలబడి వార్తలను ప్రచురిస్తోందని తెలిపారు. సామాజిక స్పృహ, ప్రజా చైతన్యాన్ని పెంపొందించడంలో ఈ పత్రిక కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం మీడియా మరింత బలంగా నిలవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ప్రజలకు ఉపయోగపడే విధంగా ముఖ్యమైన తేదీలు, పండుగలు, సామాజిక సందేశాలతో రూపొందించబడినట్లు



నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాలెండర్ ప్రజలకు దిశానిర్దేశం చేసే మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవా లక్ష్మి ఎమ్మెల్సీ దండే విటల్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీరా శ్యాం నాయక్. జిల్లా పాలన యంత్రాంగం ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బైరగోని సతీష్ గౌడ్.. ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక పాత్రికేయులు ఆర్ తిరుపతి . కృష్ణ పెల్లి సురేష్. దుర్గం భీమ్రావు. జాడే కిషోర్.అరుణ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత తీసుకురావాలి




**ఆర్టీఐ చట్టాన్ని ఖాతరు**

**రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించిన బాధితుడు**

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన దుర్గం శరత్ చంద్ర హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం2005 లోని సెక్షన్ 19(3) ప్రకారం అప్పీల్ దాఖలు చేసినట్లు తెలిపారు. కౌటాల మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి ఆర్టీఐ చట్టాన్ని ఉల్లంఘిస్తూ దరఖాస్తులను స్వీకరించినప్పటికీ సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుడు, తప్పుదోవ పట్టించే వివరాలు అందించారని ఆరోపించారని, ఆయన తన అప్పీల్‌లో పేర్కొన్నారు.కౌటాల మండలంలోని తహశీల్దార్ కార్యాలయానికి సంబంధించి కొన్ని కీలక అంశాలపై ఆర్టీఐ దరఖాస్తులు సమర్పించినప్పటికీ, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి ఒక దరఖాస్తుకు సంబంధించిన పూర్తి ఆర్టిఐ సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా, కొన్ని సందర్భాల్లో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధితుడు, ఫిర్యాదు దారు దుర్గం శరత్ చంద్ర ఆరోపించారు.ఈ నేపథ్యంలో ఆర్టీఐ చట్టం సెక్షన్ 19(1) ప్రకారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్‌కు మొదటి అప్పీల్ దాఖలు చేసినప్పటికీ, అక్కడ కూడా న్యాయం జరగలేదని ,పూర్తి సమాచారం ఇప్పటికీ లభించలేదని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో రూపొందించిన సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు, అదే చట్టాన్ని తుంగలో తొక్కుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన వాపోయారు.ఆర్టీఐ చట్టం సెక్షన్ 21(1) ప్రకారం తప్పుడు సమాచారం ఇచ్చిన, సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులపై రూ.25 వేల వరకు జరిమానా విధించే అధికారం ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి బాధ్యత తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారితో పాటు సంబంధిత రెవెన్యూ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, తప్పుడు సమాచారం అందించినందుకు రిజిస్టర్ పోస్టు ద్వారా తప్పుడు సమాచారం పంపిన అధికారులకు రూ.25 వేల పెనాల్టీ విధించాలని దుర్గం శరత్ చంద్ర తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌ను కోరారు. ప్రజలకు సమాచారం అందించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.ఈ ఘటన కౌటాల మండలంతో పాటు ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఆర్టీఐ చట్టం అమలులో అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంపై రాష్ట్ర సమాచార కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ప్రజలు,ఫిర్యాదు దారుడు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని బాధితుడు పేర్కొన్నారు.



# సీఆర్‌పీఎఫ్ ఉద్యోగానికి ఎంపికైన బాలాజికి ఘన సన్మానం

**కెరమేరి జనవరి 19,ప్రజా జ్యోతి:** కెరమేరి మండల కేంద్రంలోని గ్రామము ఉమ్రి సీఆర్‌పీఎఫ్ ఉద్యోగానికి ఎంపికైన బాలాజిని ఎస్సై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్రం అన్నిగా, ఉప సర్పంచ్ సాగర్,ముకుందరావు మాలి సంఘం అధ్యక్షులు తిరుపతి పాల్గొని బాలాజిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలాజీ సాధించిన విజయం గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కష్టపడి చదివి, పట్టుదలతో ప్రయత్నిస్తే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ఆయన విజయంతో నిరూపితమైందన్నారు. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో సీఆర్‌పీఎఫ్‌లో చేరడం గర్వకారణమని, బాలాజీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామస్థులు కూడా పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా క్షేత్రంలో జర్నలిస్టుల పాత్ర కీలకం:ఉప సర్పంచ్

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** ప్రజా క్షేత్రంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని వాంకిడి మండలం బంబారా ఉప సర్పంచ్ సంతోష్ ఆకాంక్షించారు.వృత్తిలో భాగంగా జర్నలిస్టుల తో కలసి ఆయన సామాన్యుడీలా సరదాగా కాఫీ తాగి తన అవ్నత్యాన్ని చాటుకున్నారు. పాత్రికేయులు ప్రభుత్వానికి జవాబుదారీగా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో వారు ముందు ఉంటారని తెలిపారు. ప్రజలకు,అధికారులకు,ప్రభుత్వానికి సరైన సమాచారం అందించి ప్రజల సమస్యలకు, వారిని చైతన్యవంతం చేయడంతో పాత్రికేయులని కొనియాడారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా నిలవడం కీలక బాధ్యతలతో అనుక్షణం నిరంతరం వర్కింగ్ జర్నలిస్టులు అన్నారు.తప్పుడు సమాచారాన్ని అరికట్టలని వారు తెలిపారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని పేర్కొన్నారు. సమాజంలో మార్పుకు అభివృద్ధికి పాత్రికేయులు తోడ్పాలని వ్యక్తం చేశారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం అంటూ చెప్పుకొచ్చారు. నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు వర్ణనాతీతం అన్నారు. అనుక్షణం వారు జీత భత్యాలు లేకున్నా ప్రజల సమస్యలను రాస్తారన్నారు. ఫోర్త్ ఎస్టేట్ విలువలత పనిచేయడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉందను పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వర్కింగ్ జర్నలిస్టుల సంవత్సరాలు, రోజులు ఉదయాన్నే లేచిన నుంచి మళ్ళీ ఉదయించే వరకు పాటు పడుతున్నారన్నారు. జర్నలిస్టుల సమస్యలపై తాము అలుపెరుగని పోరాటం చేస్తామని బరోసాన్ని కల్పించారు.



# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా స్థాయి సమావేశాన్ని అఖిల భారత మాజీ సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటు

**డాక్టర్ బాబు జగజీవన్ రామ్ స్థల సాధన, భవన నిర్మాణం కొరకు కొరకు కలెక్టరేట్ ముట్టడికి**

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయ కులతో కలిసి నిర్ణయించిన జాతీయ నాయకులు రేగుంట కేశవ్ మాదిగ**



**జనవరి 19, సిర్పూర్ (టి)నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో అఖిలభారత మాజీ సంక్షేమ సంఘం భవనంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకుల ముఖ్య సమావేశంలో ఎమ్మార్పీ ఎస్/ ఎంఎస్పీ రాష్ట్ర,జిల్లా మండ లాల నాయకులతో కలిసి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు రేగుంట కేశవరామ్ మాదిగ మాట్లాడుతూ..... కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మాదిగలకు సమావే శాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎలాంటి భవనం లేదని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన స్థల సాధన భవన నిర్మాణం కొరకు జిల్లా కలెక్టరేట్ ను ముట్టడి చేసి ధర్నాలు చేయాలని అన్నారు.అదేవిధంగా మార్చి 2వ వారంలో దళిత నేత భారత దేశ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ చేయుటకు ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగనుఅదేవిధంగా ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను,అదే విధంగా ప్రజా ప్రతినిధులను జిల్లా స్థాయి కుల సంఘాలను 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన దాతలను ఆహ్వానించాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని అన్నారు అదేవిధంగా ఎస్సీల వర్గీకరణ విద్య,ఉద్యోగ, ఆర్థిక రంగాలలో అమలు అవుతున్న రాజకీయరంగంలో వర్గీకరణ అమలు కాకపోవడం వలన మాదిగలు రాజకీయ నాయకు లుగా ఎదగలేక పోతున్నారని అన్నారు.జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు నేటి వరకు మాదిగలకు కనీసం మండల అధ్యక్ష పదవులు ఇచ్చిన పాపాన లేదని అన్నారు.జిల్లాలో మాదిగలను గత సర్పంచ్ ఎన్ని కల్లో మండలానికి ఒకరిని కూడా గెలిపించుకోలేక పోయారని అన్నారు.కనీసం కాగజ్నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో మాదిగలకు అవకాశం కల్పించి గెలిపించుకోవాలని వివిధ పార్టీల రాజకీయ నాయకులను కోరారు.అదేవిధంగా రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో మాదిగలుగు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా రాజకీయ పార్టీలు మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకోకుండా రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దాలని లేనిపక్షంలో ఆయా పార్టీలో పని చేస్తున్న మాదిగలు వెంటనే బయటికి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పిట్టల సత్యనారాయణ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పొన్నాల నారాయణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు దుడుల అశోక్ మాదిగ,కౌటాల మండల అధ్యక్షులు విట్టల్ మాదిగ, కాగజ్నగర్ ఇన్చార్జి నక్క విజయ్ మాదిగ, మండల ఇన్చార్జి జిల్లా పెల్లి మహేష్ మాదిగ, ఖాన్పెల్లి రాజేష్ మాదిగ,శ్రీమన్ మాదిగ, ఇప్ప తిరుపతి మాదిగ, ఇప్ప సునీల్, సుద్దాల మురళి మాదిగ, పోల్ కార్ రామచందర్ మాదిగ, అనిల్ మాదిగ,తదితర మండలా ల నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు విలువ తగ్గుతోంది:నారాయణ-మొర

**ఆసిఫాబాద్,జనవరి 19 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు తగిన విలువ లేకుండా పోతుందని, ఇటీవల పార్టీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ ఆరోపిస్తూ... ఆవేదన వ్యక్తం చేశారు.మొర పెట్టుకున్నారు. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న సీనియర్ నాయకులను పక్కన పెట్టి, కొత్తగా వచ్చిన వారికి పదవులు, ప్రాధాన్యం ఇవ్వడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీకి నష్టం జరుగుతోందనని భావించారు. సీనియర్ నాయకుల అనుభవం, సేవలను గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. పార్టీ బలోపేతం కావాలంటే పాత-కొత్త నాయకుల మధ్య సమన్వయం అవసరమని, అందరి అభిప్రాయాలను సమానంగా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని మంత్రి సానుకూలంగా పరిశీలిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కూలీ కుటుంబం నుంచి సీఆర్‌పీఎఫ్ దాకా యువకుడి స్ఫూర్తిదాయక ప్రయాణం



**కెరమెరి, జనవరి 19 ప్రజా జ్యోతి:** ఆర్థిక ఇబ్బందులు, పేదరికాన్ని ఎదుర్కొంటూనే పట్టుదలతో చదివి సీఆర్‌పీఎఫ్ ఉద్యోగాన్ని సాధించి కేలికే గ్రామానికి చెందిన యువకుడు గిత్తే దిగంబర్ ఆణిముత్యంగా నిలిచాడు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం( కేలి,కే) గ్రామపంచాయతీలోని రెక్కడితే డొక్కాడని ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన దిగంబర్, కష్టాల మధ్యనే తన లక్ష్యాన్ని సాధించాడు. దినసరి కూలీలుగా పనిచేస్తూ కుమారుడిని చదివించిన తల్లిదండ్రుల శ్రమ వృథా కాలేదు. గిత్త ప్రభు కాంతాబాయి దంపతుల ప్రథమ కుమారుడైన దిగంబర్‌కు నలుగురు అక్కచెల్లెల్లు ఉన్నారు. చిన్నప్పటి నుంచే చదువులో రాణిస్తూ, చదువుతో పాటు సమయం దొరికినప్పుడల్లా చిన్నచిన్న పనులు చేస్తూ కుటుంబానికి అండగా నిలిచాడు. అంతటి కష్టాల్లోనూ వెనక్కి తగ్గకుండా పట్టుదలతో ప్రయత్నించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన సీఆర్‌పీఎఫ్ (కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్) ఉద్యోగాన్ని సాధించాడు. ప్రభుత్వ రంగ సంస్థలు, విమానాశ్రయాలు, కీలక మౌలిక వసతులకు భద్రత కల్పించడమే సీఆర్‌పీఎఫ్ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. పేదరికంలో పుట్టి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన కుమారుడిని చూసి తల్లిదండ్రులు ఆనందానికి హద్దులు లేకుండా పోయారు. దిగంబర్ సాధించిన విజయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చౌలే, నాగనాథ్ గ్రామస్తులు, యువకులు ఆయనను అభినందిస్తూ, ఈ విజయం గ్రామ యువతకు ఆదర్శమని కొనియాడారు.

# జనవరి 26గణతంత్రదినోత్సవవేడుకల సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులకు,క్రీడాల పోటీలు..

**సోమినిఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు.. బిక్షమయ్య..**

**చింతలమానేపల్లి:జనవరి 19,(ప్రజాజ్యోతి).:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం పరిధిలోని మారుమూలప్రాంతసోమిని ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలురు), లలో జనవరి 26 వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఆశ్రమ ఉన్నత పాఠశాల సోమిని లో తల్లిదండ్రులకు క్రీడలు నిర్వహించబడును. పురుషుల విభాగంలో,, వాలీబాల్, కబడ్డీ,షాట్ పుట్, తాడు గుంజుడు. మహిళల విభాగంలో,, ముగ్గులు, సూది దారం, తాడు గుంజుడు, మ్యూజికల్ చైర్. క్రీడలు నిర్వహించడం జరుగుతుందని,ఈ క్రీడలలో పాల్గొనగలరనితెలియజేస్తున్నామమనిఆశ్రమ ఉన్నత పాఠశాల(బాలురు). ప్రధానోపాధ్యాయులుబిక్షమయ్య ఒక ప్రకటనలో పెర్కొన్నారు..



# ప్రజల వారధి,సామాన్యుల పెన్నిధి ప్రజాజ్యోతి దినపత్రిక:సర్పంచ్ బాపూజీ

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** ప్రజల వారధి,సామాన్యులకు పెన్నిధి ప్రజాజ్యోతి దినపత్రిక అని వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహర్లే బాపూజీ అన్నారు. ఆయన చేతుల మీదుగా ప్రజాజ్యోతి పత్రిక క్యాలెండర్ ను గ్రామపంచాయతీలో గణనీయంగా ఆవిష్కరించడం జరిగిందని,పత్రిక పాత్రికేయులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక నిరంతరం వార్తలతో జిల్లాలో ఉందన్నారు. పత్రికలో వచ్చిన ఏ వార్తలను, కథనాలను తాను చూస్తానని తెలిపారు. సామాన్యుల ప్రతి సమస్యను ప్రచురించడంలో ప్రజాజ్యోతి పత్రిక నెంబర్ వన్ అని కొనియాడారు. అధికార యంత్రంగానికి తెలియపరిచే విధంగా అనేకమైన విలువైన వార్తలను,కథనాలను ప్రచురిస్తుందని భావించారు. సమాజంలో ప్రజాజ్యోతి తన పాత్ర పోషిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక పత్రిక ప్రజాజ్యోతి అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వాంకిడి మండల రిపోర్టర్ దుర్గం భీమ్ రావు, జిల్లా ప్రతినిధి సతీష్ గౌడ్, ఆర్సీ కృష్ణపల్లి సురేష్,ఆసిఫాబాద్ టౌన్ ప్రతినిధి రత్నం తిరుపతి, అరుణ్, ఆర్ఎంపి డా. హోక్టు తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌లోనే యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

**ఎన్ హెచ్ ఆర్ సి సామాజిక కార్యకర్తల వినతి**



**నేరడిగొండ, జనవరి 19 ( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం ప్రతిపాదించిన యూనివర్సిటీని నిర్మల్ జిల్లాలో కాకుండా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి) ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నేరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి ఆదిలాబాద్ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి, గిరిజన, లంబాడా జనాభా అధికంగా ఉండటంతో పాటు వేలాది మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఉన్నత విద్య కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సి రావడం వల్ల ఆర్థిక భారంతో పాటు రవాణా సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నిర్మల్ జిల్లా సభలో యూనివర్సిటీని నిర్మల్‌కు కేటాయిస్తామని ప్రకటించడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధాన డిమాండ్లు ఆదిలాబాద్ జిల్లా భౌగోళికంగా విస్తీర్ణంగా, అభివృద్ధిలో వెనుకబడి ఉన్న ప్రాంతం కావడంతో ఇక్కడే యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా విద్యాభివృద్ధి వేగవంతమవుతుంది. నిర్మల్ జిల్లాకు సమీపంలోనే నిజామాబాద్‌లో తెలంగాణ యూనివర్సిటీ అందుబాటులో ఉండగా, ఆదిలాబాద్ విద్యార్థులకు అది దూరం, ఖర్చుల పరంగా భారంగా మారుతోంది. గిరిజన విద్యార్థుల డ్రాపౌట్స్‌ను తగ్గించాలన్నా, సమాన విద్యావకాశాలు కల్పించాలన్నా ఆదిలాబాద్ కేంద్రంగా యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్, గిరిజన లైవ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్, ఎన్ హెచ్ ఆర్ సి మండల చైర్మన్ నర్సింగ్ దాస్, కృష్ణ, శ్రీకాంత్, కాంగ్రెస్ కార్యకర్త సోలంకి ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు, సర్పంచ్ అభ్యర్థులు రాజేందర్, గంగాధర్, జితేందర్, సుశీల్‌తో పాటు విద్యార్థులు జె. శ్రీనివాస్, విగ్నేష్, రాథోడ్ శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు న్యాయం చేయాలంటూ తమ వినతిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 1049 మహిళా సంఘాలకు రూ. 4.25 కోట్ల వడ్డీ లేని రు ణాలు



జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 19, (ప్రజా జ్యోతి):** మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభు త్వ ధ్యేయం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమ వా రం స్థానిక మున్సిపల్ కార్యా లయ ఆవరణలో ఇందిరా మ హిళా శక్తి సంబరాల్లో భాగంగా వడ్డీ లేని రుణాలు, చీరల పం పిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లా డుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని మ హిళా సంఘాలు ఆర్థికంగా బ లపడాలన్నదే ప్రభుత్వ లక్ష్య మని, మహిళలను కోటీశ్వరు లుగా తీర్చిదిద్దేందుకు ప్రభు త్వం కృషి చేస్తోందని అన్నా రు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 1049 సంఘాలకు గా ను రూ. 4,25,70,880/- విలు వైన వడ్డీ లేని రుణాలను మం జూరు చేయడం జరిగిందని, ఈ నిధులు డీబీటీ పద్ధతి ద్వా రా నేరుగా సంఘాల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. మహిళలు కట్టిన వ డ్డీ భారాన్ని ప్రభుత్వమే భరి స్తూ తిరిగి చెల్లిస్తోందని తెలిపా రు. ఈ డబ్బును కుటుంబ అ వసరాలు, పిల్లల చదువులు, ఆరోగ్యం లేదా వ్యాపార విస్త రణకు వినియోగించుకొని ఆర్థి కంగా ఎదగాలని సూచించారు. పట్టణంలో సుమారు 11,000 మంది మహిళలకు (దాదాపు 30% కుటుంబాలకు) దీని ద్వా రా లబ్ధి చేకూరుతోందని అన్నా రు. మహిళలు ఇప్పటికే ఇంది రా మహిళా శక్తి క్యాంటీన్లు, వి జయ డెయిరీ పార్లర్లు, స్కూల్ యూనిఫామ్ కుట్టు పని, పెట్రో ల్ బంకుల నిర్వహణలో రాణి స్తున్నారని, అలాగే ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా ఉత్పత్తు లను విక్రయించేలా ప్రోత్సహి స్తున్నామన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పట్ట ణ పేదరిక నిర్మూలన సంస్థ ఆ ధ్వర్యంలో 1049 మహిళా స్వ యం సహాయక సంఘాలకు రూ. 4 కోట్ల 25 లక్షల 70 వేల 880 రూపాయల వడ్డీ లేని రు ణాల చెక్కును కలెక్టర్, అదన పు కలెక్టర్, గ్రంథాలయ చైర్మన్ అందజేశారు. అనంతరం ఇం దిరా మహిళా శక్తి చీరలను మ హిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ రాజు, డి.ఎం.సి మెప్మా శ్రీనివాస్, టి.ఎం.సి మెప్మా భాగ్యలక్ష్మి, సిబ్బంది, ఆర్.పి.లు, మహిళా సంఘాల సభ్యులు, తదితర లు పాల్గొన్నారు.





# మహిళా శక్తి సంబరాలు

**మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు**

**2,72,16,714 కోట్ల రూ.ల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే**

**నిర్మల్, జనవరి 19 ( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నిర్మల్ పట్టణానికి చెందిన మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.2,72,16,714 (రెండు కోట్ల డెబ్బై రెండు లక్షల పదహారు వేల ఏడువందల పదనాలుగు) రూ.ల చెక్కును నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మహిళా సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఈ వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ , మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ , మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**13లక్షల 22వేల 827 రూ వడ్డీ లేని రుణాల చెక్కులపంపిణీ**

**నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జనవరి 19 (ప్రజా జ్యోతి ):** మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖానాపూర్ శాసనసభ్యులు ఎడమ బొజ్జుపటేల్ అన్నారు మండలం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని 13 లక్షల 22 వేల 8 వందల 27 రూపాయల రుణాలు చెక్కులను సోమవారం మహిళా సంఘాలకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖానాపూర్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) వడ్డీ లేని రుణాలు కేటాయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం పని చేస్తుందని, ఇప్పటికే ఉచిత బస్, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇల్లులు, పెట్రోల్ బంకులు, డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాలను బస్సులకు ఓనర్లను చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ మెప్మా అధికారులు, ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు పడగల భూషణ్ మాజీద్ సర్పంచ్ సచిన్ కుమార్ ఖానాపూర్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ నిమ్మల రమేష్ మహిళ శక్తి వివో లు, మహిళ శక్తి మహిళలు పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం కప్ క్రీడల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయండి

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 19, (ప్రజా జ్యోతి): సీఎం కప్ 2025 పోటీలను ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు. సోమవారం కలెక్టరే ట్ సమావేశ మందిరంలో రెం డవ విడత "ముఖ్యమంత్రి కప్ - 2025" నిర్వహణపై ఆయన జిల్లా స్థాయి సమన్వయ కమి టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేం దుకు చేపట్టిన సీఎం కప్ 20 25 పోటీలను అధికారులు స మన్వయం చేసుకొని విజయ వంతం చేయాలన్నారు. ఈ పోటీలలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు అయ్యేందుకు వి స్తృత ప్రచారం కల్పించాల న్నారు.గ్రామ పంచాయతీ స్థా యి క్రీడలు జనవరి 17 నుండి 22, వరకు, మండల స్థాయి క్రీడలు జనవరి 28 నుండి 31 వరకు,అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి క్రీడలు ఫిబ్రవరి 3 నుం డి 7, వరకు, జిల్లా స్థాయి క్రీడ లు ఫిబ్రవరి 10 నుండి 14, వ రకు,రాష్ట్ర స్థాయి క్రీడలు ఫిబ్ర వరి 19 నుండి 26, వరకు 44 రకాల వివిధ క్రీడా పోటీలు ని ర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు



సంబంధిత https://satg.telangana.gov.in/cmcup/ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకో వాలన్నారు. అర్హులైన క్రీడాకా రులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం సీఎం కప్ 2025 సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ అధికారు ల తో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా క్రీడల అ భివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎ స్సీ కార్పొరేషన్ ఈడి మనోహ ర్, ఎల్డియం ఉత్పల్ కుమార్, ఒలంపిక్ క్రీడా అధ్యక్షులు గోవ ర్ధన్ రెడ్డి, వివిధ శాఖల అధి కా రులు, వివిధ క్రీడల కోచ్లు, త దితరులు పాల్గొన్నారు.

# ఆర్నిస్ కర్ర ఆటలో గోల్డ్ మెడల్ సాధించిన ఖానాపూర్ వాసిని సన్మానించిన నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్

**ఖానాపూర్ జనవరి 19(ప్రజాజ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా ఎంజేపీ స్కూల్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నఖానాపూర్ మండలంలోని సింగపూర్ గ్రామానికి చెందిన కరుకురి నాగలక్ష్మి డిల్లీ లో ఆర్నిస్ ఇంటర్నేషనల్ షాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఖానాపూర్ క్యాంప్ కార్యాలయంలో నాగలక్ష్మిని సన్మానం చేశారు సందర్భంగా మాట్లాడుతూ మరిన్ని మెడల్స్ సాధించి ఖానాపూర్ నియోజకవర్గ ఖ్యాతిని నిలపాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు



# సదర్మాట్ బ్యారేజ్ కు శ్రీ నాగదేవత పేరు పెట్టాలి

**మామడ జనవరి 20 (ప్రజా జ్యోతి):** మామడ మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలో గోదావరి నది తీరంలో ప్రారంభించిన సదర్ మాట్ మ్యారేజ్ కు శ్రీ నాగదేవత పొన్కల్ బ్యారేజ్ గా పేరు పెట్టాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణిలో భాగంగా కలెక్టర్ అభిలాష అభినవ్ కు వినతి పత్రాన్ని పొన్కల్ అఖిలపక్షం ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామ యువకులు కలెక్టర్ కు విన్నవిస్తూ... ఈ జిల్లాతో పాటు, వివిధ జిల్లాల నుంచి నాగదేవతను దర్శించుకోవడానికి వస్తారని తెలియజేశారు. ఈ నాగదేవత ఆలయం కూడా సదర్ మాట్ బ్యారేజీలో ముంపుకు గురైన విషయాన్ని తెలియజేశారు. నూతనంగా నిర్మించబడే నాగదేవత ఆలయ నిర్మాణం సదర్ మట్ బ్యారేజ్ ను ఆనుకొని ఉంటుందని తెలిపారు. అనంతరం నిర్మల్ జిల్లా ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని తన నివాసంలో సామూహికంగా కలిసి సదర్మాట్ బ్యారేజ్ పేరు గురించి వినతి పత్రాన్ని అందించారు, పేరు మార్పుట కార్యచరణ పై తమవంతుగా ఉన్నత అధికారులతో చర్చించి తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం గ్రామ అఖిలపక్షం సభ్యులు మరియు గ్రామ ప్రజలు , యువకులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెల్మ బొజ్జు పటేల్ ను కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రస్తుతం ఉన్న సదర్ మట్ మ్యారేజ్ కి శ్రీ నాగదేవత సదర్మాట్ బ్యారేజ్ గా పేరు పెట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి బ్యారేజ్ ను ప్రారంభించిన రోజు నిర్మల్ బహిరంగ సభలో పి నరసారెడ్డి పేరును పెట్టారని ఆయనకు మా మండలానికి ఎటువంటి సంబంధం లేదని దయచేసి వీలైనంత తొందరలోనే మళ్లీ సీఎం రేవంత్ రెడ్డి నోట ఇది శ్రీ నాగదేవత సదర్ మాట్ బ్యారేజ్ గా పేరును ఖరారు చేయవలసిందిగా పొన్కల్ గ్రామ అఖిలపక్షం సభ్యులు కోరారు.





# కేజీబీవీ బాలికల హాస్టల్ అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ

**ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ 55 లక్షల మంజూరు**

**ఖానాపూర్ జనవరి 19 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో కేజీబీవీ బాలికల హాస్టల్లో అదనపు గదుల నిర్మాణానికి 55 లక్షల నిధుల మంజూరితో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సోమవారంభూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేజీబీవీ బాలికల హాస్టల్లో అదనపు గదుల నిర్మాణం త్వరితగతిన నాణ్యతగా పూర్తి చేసుకోవాలన్నారు పాఠశాల వెనుకాల గల చెరువు ఆధునికరిస్తూ నిధులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ దొరికిన లక్ష్మి ఎమ్మెల్యేను కోరారు పాఠశాల మురికి నీరంతా చెరువులో చేరడం వల్ల కలుషితమై పశువులు నీరు తాగేందుకు అందులో పెరిగే చేపలు కు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలియజేశారు త్వరలో ప్రత్యేకంగా డ్రైనేజీ ఏర్పాటు చేసి చెరువు క్రమబద్ధీకరణకు పూనుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోనికేని లక్ష్మి ఉప సర్పంచ్ వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొని కెని దయానంద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ నరసయ్య నేత శ్యామ్ ఎంపీడీవో రమాకాంత్ ఎంపీఓ రత్నాకర్ రావు ఎంఈఓ సుజాత స్కూల్ ఎస్ వో , గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చా టాలి

**ఆదిలాబాద్ ఎంపీ జీ నగేష్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 19, (ప్రజా జ్యోతి):** త్వరలో జరగబోవు మున్సిప ల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని అందుకు కార్యకర్త లు సిద్ధంగా ఉండాలని ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గో డం నగేష్ పిలుపు నిచ్చారు. సోమవారం ఆదిలాబాద్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జి ల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మ నంధ్ తో కలసి ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఏరియాలోని బిజెపి ముఖ్య నాయకులు, కా ర్యకర్తలతో సమావేశమైన అ నంతరం ఆయన మాట్లాడు తూ మున్సిపాలిటీలో పార్టీ బ లంగా ఉందని, అందరూ సంసి ద్ధంగా ఉండి కలిసి కట్టుగా పా ర్టీ అభ్యర్థులను గెలిపించేందు కు కృషి చేద్దామని పిలుపు ని చ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మయూరి చంద్ర, ఘటిక క్రాంతి, గంగారెడ్డి, బోం డ్ల వెంకట్ స్వామి, కనపర్తి చం ద్రకాంత్, జివి రమణ, నాణమ్ రమణ, తదితరులు పాల్గొన్నా రు.







# ప్రజావాణి అర్జీలను తక్షణం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 19, (ప్రజా జ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజ ల నుంచి స్వీకరించే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థా యిలో విచారణ చేపట్టి సమస్యలను త్వరితగతిన పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించా రు. సోమవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, జిల్లాలో ని వివిధ ప్రాంతాల నుంచి వ చ్చిన ప్రజల అర్జీలను స్వయం గా స్వీకరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, ప్ర జావాణి ద్వారా వచ్చే ప్రతి దర ఖాస్తు ప్రజల సమస్యలకు ప్రతి బింబమని, వాటిని నిర్లక్ష్యం చే యకుండా శాఖల వారీగా సమీ క్షించి, నిర్ణీత గడువులో పరిష్క రించాల్సిన బాధ్యత అధికారు లపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సా మాజిక భద్రతా పెన్షన్లు, ఉపా ధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 98 అర్జీ లు అందినట్లు తెలిపారు. ఆ యా అర్జీలను సంబంధిత శాఖ లకు వెంటనే పంపించి, సమ స్యల పరిష్కారానికి అవసర మైన చర్యలు చేపట్టాలని అధి కారులను ఆదేశించారు. ప్రజ లకు న్యాయం చేయడమే ల క్ష్యంగా పనిచేయాలని, సమ స్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్య వేక్షణ చేపట్టాలని సూచించా రు. అనంతరం మున్సిపల్ ఎ న్నికల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత నోడల్ అధికారు లతో జిల్లా కలెక్టర్ సమీక్ష స మావేశం నిర్వహించారు. ఎన్ని కల ఏర్పాట్లు, సిబ్బంది కేటా యింపు, లాజిస్టిక్స్ అంశాలపై పలు కీలక ఆదేశాలు జారీ చే శారు. ఎన్నికల విధులకు గర్భి ణీలు, బాలింతలు, దివ్యాంగు లు, అలాగే వచ్చే మార్చి



నెలా ఖరు నాటికి పదవీ విరమణ పొందనున్న ఉద్యోగులకు మి నహాయింపు ఇవ్వాలని సూ చించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతా లు తెరవాల్సిందిగా, అందుకు బ్యాంకు అధికారులు సహకా రం అందించాలని ఆదేశించా రు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద లాజిస్టిక్స్, మౌలిక వసతుల ప ర్యవేక్షణకు ఒక్కో లొకేషన్‌కు ఒక "ఇంచార్జ్ ఆఫీసర్"ను ని యమించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు అవసర మైన వాహనాలు, బ్యాలెట్ బా క్సులు, ఇతర ఎన్నికల సామా గ్రిని సంబంధిత నోడల్ అధికా రులు సిద్ధం చేసుకోవాలని సూ చించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రె నర్లు సిద్ధంగా ఉండాలని, ఫి ర్యాదుల పరిష్కారం, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కోసం ప్ర త్యేక నోడల్ అధికారులను ని యమించినట్లు తెలిపారు. అ నంతరం మైనారిటీ సంక్షేమ శా ఖ విద్యాలయాల్లో అడ్మిషన్లు, ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు సం బంధించిన పోస్టర్లను జిల్లా కలె క్టర్ అధికారులతో కలిసి ఆవి ష్కరించారు. ఈ ప్రజావాణి కా ర్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జడ్పీ సీఈఓ, డీఆర్డీఓ రవీందర్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ ఈ డి మనోహర్, డైరెక్టర్ రమేష్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 19, (ప్రజా జ్యోతి):** మైనర్ డ్రైవింగ్ చట్టరిత్యా నే రం అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రోడ్డు భద్ర త మాస ఉత్సవాల సందర్భం గా రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఐపిఎస్ ఆధ్వర్యంలో ప్రారం భించబడిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా 18 సం వత్సరముల లోపు పిల్లలు మై నర్లు వాహనాలు నడిపి ప్రమా దాలకు గురికాకుండా జిల్లాలో మైనర్ డ్రైవింగ్ చేసిన తల్లి దం డ్రులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పా ల్గొని తల్లిదండ్రులకు, యువత కు, మైనర్లకు అవగాహన కార్య క్రమం, కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం నేర మని, చట్టరీత్యా ఇక నుండి కే సులు నమోదు చేయడం జరు గుతుందని తెలిపారు. మైనర్ల కు డ్రైవింగ్ ఇచ్చిన వాహన యజమానులు, తల్లిదండ్రులు కేసులలో భాగస్వామ్యం అవు తారని తెలిపారు. ఒకవేళ మై నర్ తెలియక ప్రమాదాలకు కారణమైతే ఇన్సూరెన్స్ రాకుం డా పోతుందనే విషయాన్ని తె లియజేశారు. కుటుంబ సభ్యు లు 18 సంవత్సరాల



పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సును తీసుకోవాలని తగిన సహాయం అందజేస్తామని తెలిపారు. జి ల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 261 మైనర్లు వాహ నాలతో పట్టుబడ్డారని, 261 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని, ప్రస్తుతం వారి తల్లి దండ్రులకు వాహనాలను ఇవ్వ డం జరిగిందని తెలిపారు. వా రందరి తల్లిదండ్రులకు సోమ వారం హెడ్ క్వార్టర్స్ లో కౌన్సి లింగ్ కార్యక్రమం నిర్వహించ డం జరిగిందన్నారు. 18 సంవ త్సరాల లోపు పిల్లలకు వాహ నాలు నడిపే శక్తి ఉండదని, ప్ర భుత్వం నిర్ణయించిందని తెలి పారు. తల్లిదండ్రులు తమ పిల్ల లను రాత్రిపూట, రోడ్లపై అనవ సరంగా తిరగకుండా ఉండా లని గమనించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపి ప్ర మాదాలకు కారణమై ప్రాణ న ష్టం సంభవిస్తుందని, లేదా సరి గ్గా వాహనాలు నడిపే వారి కి ప్రమాదం చేసి వారి ప్రాణాల కు, కుటుంబ సభ్యులకు హాని కలిగించే విధంగా చేస్తున్నారనే విషయాన్ని తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలు వాహనాలు నడపడాని కి ప్రోత్సహించకుండా ఉండా లని కఠినంగా తెలియజేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పకుండా లైసెన్సును కలిగి ఉండాలని, లైసెన్సు తీసుకునే క్రమంలో రోడ్డు నియమాలను నిబంధనలను నేర్చుకొని లైసె న్స్ ని పొందాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, ఎ ఆర్ డీఎస్పీ కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సీఐలు బి సునీ ల్ కుమార్, కె నాగరాజు, ప్రణ య్ కుమార్, కె ఫణిదర్, ట్రాఫి క్ ఎస్ఐ లు దేవేందర్, మహేం దర్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.



# బీజేపీ జాతీయ నూతన అధ్య క్షుడు ఎన్నిక ప్రపోజల్ కు ఎ మ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 19, (ప్రజా జ్యోతి):** బీజేపీ పార్టీ జాతీయ నూతన అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఎ న్నిక నేపథ్యంలో ఎమ్మెల్యే పా యల్ శంకర్ ఢిల్లీకి వెళ్లారు. కొత్త జాతీయ అధ్యక్షుని ఎన్ని కలో భాగంగా నితిన్ నబీన్ ను ప్రపోజల్ చేసేందుకు తెలంగా ణ నుండి కేంద్ర మంత్రి కిషన్ రె డ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రా మచందర్ రావు నేతృత్వంలో సోమవారం పలువురు పార్టీ నే తలు ఢిల్లీకి చేరుకున్నారు. బీ జేపీ పార్టీ కి నూతన అధ్యక్షుని ఎన్నిక తో పార్టీ దేశంలో మరిం తగా బలోపేతం అవుతోందని ఎమ్మెల్యే పాయల్ అన్నారు. రానున్న రోజుల్లో దేశ వ్యాప్తం గా ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.

# గ్రామ పరిపాలన లో సర్పంచ్ ల పాత్ర కీలకం



**ఆదిలాబాద్ బ్యూరో,జనవరి 19, (ప్రజా జ్యోతి):** గ్రామీణ పరిపాలనలో సర్పం చుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం జిల్లా పంచాయతీ రాజ్ వనరుల కేంద్రం సమావేశ మందిరంలో జిల్లాలోని నూత నంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా త రగతుల కార్యక్రమానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప రిపాలనలో సర్పంచుల పాత్ర కీలకమని, గ్రామాభివృద్ధిలో వారిని బలోపేతం, భాగస్వా మ్యం చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ ణ అభివృద్ధి శాఖ ఆదేశాల మే రకు నూతన సర్పంచులకు నే టి నుండి ఫిబ్రవరి 27 వరకు విడతల వారిగా జరగనున్న ఈ శిక్షణలో సర్పంచుల అధి కారాలు, బాధ్యతలు, విధులపై పూర్తి అవగాహన కల్పించడం తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వ నిధుల వినియోగం పై వివ రించడం జరుగుతుందని అ న్నారు. గ్రామ ప్రణాళికలో బా గంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పనలో తీసుకోవాల్సిన చర్య లు, రికార్డులను, ఆడిటింగ్ ని ర్వాహణ, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేర్చ డంలో సర్పంచుల పాత్ర, ఇత ర అంశాలపై వివరంగా తెలి యజేయడం జరుగుతుందని తెలిపారు. సర్పంచులు ఈ శిక్షణను సద్వినియోగం చేసు కొని, తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కో రారు.అనంతరం నూతన స ర్పంచ్ లు కలెక్టర్ ను శాలువా లతో సన్మానించారు.ఈ కా ర్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డిఆర్డీఓ రవీం దర్, డీఎల్పిఓ ఫణిందర్, ఎం పీడీవో రమేష్, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా నియమాలను పాటించండి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 19, (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రతా మాస ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర డిజిపి చే ప్రారంభమైన “అరైవ్ అలైవ్“ లో భాగంగా రోడ్డు ప్రమాదా లను నివారించడానికి ప్రమా దాలలో మరణాలను తగ్గించ డానికి, మారుమూల ఆదివాసి గ్రామ ప్రజలకు పోలీసులకు మ ధ్య సత్సంబంధాలు మెరుగు పరచాలని సోమవారం ఆది లాబాద్ రూరల్ మండలం బు ర్కి గ్రామం లో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రతపై అవగాహన కా ర్యక్రమం, ఉచిత దుప్పట్లు పం పిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ము ఖ్య అతిథిగా పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. మొదటగా జిల్లా ఎస్పీ, ఆది లాబాద్ డిఎస్పీ లను ఆదివాసీ లు డప్పు వాయిద్యాల నడు మ, సాంప్రదాయాలతో స్వాగ తం పలికారు. స్థానికంగా ఉన్న హనుమాన్ ఆలయం వద్ద పూ జా కార్యక్రమాలు చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఏర్పాటుచేసిన అవే ర్నెస్, దుప్పట్ల పంపిణీ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ మాట్లాడు తూ రోడ్డు భద్రతా నియమాల ను పాటించి రోడ్డు ప్రమాదాల ను నివారించాలని, ప్రతి ఒక్క రూ హెల్మెట్ ను ధరించి వాహ నాలను నడపాలని సూచించా రు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని తెలి పారు. ట్రిపుల్ రైడింగ్ రాంగ్ సైడ్ డ్రైవింగ్ ద్వారా ప్రమా దా లు సంభవించే ఆస్కారాలు ఉ న్నాయని తెలిపారు. ముఖ్యం గా ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించి ప్రభు త్వ, ప్రైవేటు ఉద్యోగాలను సా ధించి ఉన్నత స్థాయికి ఎదగా లని ఆకాంక్షించారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాలు, గంజాయి, గుడుంబా వ్యసనా ల బారిన పడకుండా, చదువు పై దృష్టి సారించి ఉన్నత చదు వులను అభ్యసించి, తమ కు టుంబాల అభివృద్ధికి పాటుప డాలని ఆకాంక్షించారు. గంజా యి పండించడం, సేవించడం, అమ్మడం లాంటి వాటికి దూ



రంగా ఉండాలని కోరుకున్నా రు. దుప్పట్ల పంపిణి కార్యక్ర మంలో బుర్కి, అశోద- బి, పూ నగూడ, కొల్లం కూడా అనే 4 గ్రామాల ప్రజలు పాల్గొని దు ప్పట్లను తీసుకోవడం జరిగిం దని తెలిపారు. యువతకు స్పోర్ట్స్ స్కిట్స్ అందజేసి క్రీడా రంగంలో అభివృద్ధి చెందాలని తెలిపారు. ముఖ్యంగా బాల్య వివాహాలను నిర్వహించ కుం డా ఉండాలని తెలిపారు. బా బా లను, ఫకీర్లను, మంత్ర గా ళ్లను నమ్మకుండా ప్రభుత్వ, ప్రై వేటు వైద్యులను సంప్రదిం చి వైద్య సహాయం పొందాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హై దరాబాద్, వరంగల్ లాంటి న గరాలలో ఉద్యోగం వచ్చే విధం గా త్వరలోనే జాబ్ మేళాను ని ర్వహించనున్నట్లు పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవం తం చేయాలని తెలిపారు. పా ఠశాల విద్యార్థులకు ప్రత్యేకం గా పుస్తకాలను, పెన్నులను అందజేసి చదువుపై దృష్టి సా రించి ఉన్నత స్థానాలకు ఎద గాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్ఐ వి విష్ణువర్ధన్, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు ఎం రాజేశ్వర్ రెడ్డి, సర్పంచు మెస్రం నగేష్, గ్రామ పటేల్ టేకం సోనేరావు సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఏ పార్టీకి ప్రాతిని ద్యం వహిస్తున్నారు స్పష్టత ఇవ్వాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 19, (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి స్థాయిని తగ్గిం చేలా వ్యాఖ్యలు చేస్తుండడం, బీ.ఆర్.ఎస్ పార్టీ గద్దెలను కూ ల్చమంటూ పిలుపునివ్వడం సి.ఎం రేవంత్ రెడ్డి నిరంకుశ త్వానికి నిదర్శనమని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. స్థానిక బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యా లయంలో సోమవారం ఏర్పా టు చేసిన మీడియా సమావే శంలో ఆయన పాల్గొని ముఖ్య మంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్య లను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి ఏ పార్టీకి ప్రాతి నిధ్యం వహిస్తున్నాడో స్పష్టత ఇవ్వాల్సిన అవసరముందన్న ఆయన హింసను ప్రేరేపించేలా రౌడీ షీటర్ కంటే అధ్వానంగా వ్యవహరిస్తున్నారని ధ్వజ మె త్తారు. హింసాత్మక ఘటనలు ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేయ డంతో అమాయక కార్యకర్తలు బలయ్యే అవకాశం లేదా అని ప్రశ్నించారు. బీ.ఆర్.ఎస్ ప్రజ ల గుండెల్లో నుండి పుట్టుకొచ్చి న పార్టీ అని, పార్టీని చెరిపేయ డం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న వ్యతిరేకతతో ఇ ష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చే స్తున్నారని మండిపడ్డారు. సీ ఎం రేవంత్ రెడ్డి సభలలో ప్రజ లు వెను తిరగడం తో సీఎం రే వంత్ రెడ్డి ప్రెస్ స్టేషన్ కు గుర వుతూ నోటికి ఇష్టం వచ్చిన ట్లు మాట్లాడుతున్నారన్నారు. అలాగే చనాక కొరాట ప్రాజెక్టు కు జిల్లాకు చెందిన స్వాతంత్ర సమరయోధుల పేరు పెట్టాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మునిగిపోయే నౌకా అని, రా నున్న రోజుల్లో గట్టి గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశం లో పట్టణ అధ్యక్షులు అజయ్, ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రా హ్లాద్, గంద్రత్ రమేష్, సేవ్వా జగదీష్, రాజన్న, పండ్ల సీను, బట్టు సతీష్,దయానంద్ తది తరులు పాల్గొన్నారు.






# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 19 ,( ప్రజాజ్యోతి ):** మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా తోడ్పాటు అందిస్తున్నదని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ూసోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని అర్హులైన వారిని రేషన్ కార్డుల ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వసంత పంచమి వేడుకలకు తగు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 19 ,( ప్రజాజ్యోతి ):** ఈనెల 23వ తేదీన నిర్వహించే వసంత పంచమి వేడుకలకు తగు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాసరలో వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి అధికారులతో, బాసరలోని ఆలయ కార్యనిర్వాహక అధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసంత పంచమి ఏర్పాట్ల వివరాలను శాఖల వారి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసంత పంచమి పండుగను పురస్కరించుకొని, బాసరకు వచ్చే భక్తులను సంఖ్యను ముందుగా అంచనా వేస్తూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో ముస్తాబు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. క్యూలైన్లలో చిన్నపిల్లలు, పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయం, గోదావరి పుష్కర ఘాట్ లలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు సరిపడినంత ప్రసాదాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు.

# పార్టీలు వేరైనా గ్రామ సమస్యలపై ఏకతాటికి నాయకులు



**మామడ జనవరి 20 (ప్రజా జ్యోతి):** భారతీయ ప్రజాస్వామ్యంలో అత్యంత బలమైన పునాది గ్రామం. గ్రామం బలపడితేనే దేశం బలపడుతుంది. ఈ గ్రామ పాలన లో అత్యంత ప్రధానమైనవి గ్రామ పార్టీల నాయకులకు కృషి, గెలుపు, ఓటములనేవి పార్టీలను కేవలం ఎన్నికల్లో భాగంగా తలచి, తిరిగి సమిష్టి గా గ్రామ అభివృద్ధికై కలిసి కట్టుగా పని చేస్తున్నారు, నిజంగా చూసుకుంటే మన దైనందిన జీవితంపై ప్రతిరోజు ప్రభావం చూపేవి గ్రామస్థాయి నాయకులు వివిధ రాజకీయ పార్టీల ప్రభావం అయినప్పటికీ, పోన్కల్ గ్రామంలో మాత్రం పార్టీలు వేరైనా, బిన్న నాయకులకు పై అభిప్రాయాలు వేరువేరుగా ఉన్న గ్రామ సమస్యలకి వచ్చేసరికి ఊరి బాగు కోసం , అవసరమైతే అందరూ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ఏ ధ్యేయంగా ఒక్కతాటిపై ఉండడం అసాధ్యమైన విషయం, కానీ పోన్కల్ గ్రామంలో మాత్రం ఇది సుసాధ్యంగా చెప్పవచ్చు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలో గుడిగా భావించే బడి నుంచి మొదలుకొని ఎన్నో సమస్యల వైపుగా పరిష్కారాలు చూపుకుంటూ, ప్రభుత్వంపై మరీ ఆధారపడకుండా చక్కగా ఒక స్వచ్ఛంద అభివృద్ధి కమిటీ ద్వారా గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను తమకు తాము నిర్వహించుకుంటూ, గ్రామంలో ఎన్నో సమస్యలను అనుదినం పరిష్కరించుకుంటూ, సమిష్టి కృషి ని తోడు చేసుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది పోన్కల్ గ్రామ అభివృద్ధి కమిటీ. గ్రామం అభివృద్ధి చెందితేనే, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది దేశం బలపడుతుంది. ఆ బలం మన చేతుల్లోనే ఉంది అని గ్రామ సమస్యలపై గ్రామంలో గల వివిధ పార్టీల నాయకులకు తమ పార్టీలకు అతీతంగా నాయకులంతా ఏకకంఠంతో ఒక్కటిగా ముందుకు సాగుతూ ఎన్నో గ్రామ సమస్యల పరిష్కారాలకు, అభివృద్ధి పనులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పోన్కల్ గ్రామ నాయకులు, ఇటీవలే పోన్కల్ గ్రామ సమీపంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్ మాట్ బ్యారేజ్ కు పి నర్సారెడ్డి పేరును ముఖ్యమంత్రి నిర్మల్ బహిరంగ సభలో చెప్పిన అప్పటి నుంచి మా మండలానికి, గ్రామానికి ఆ వ్యక్తికి ఏలాంటి సంబంధము లేదని మా గ్రామంలో మేము కొలుచుకునే శ్రీ నాగదేవత యొక్క పేరును నూతనంగా ప్రారంభించిన సదర్ మాట్ బ్యారేజ్ కు శ్రీ నాగదేవత పేరు నామకరణం చేయాలని గ్రామంలో అఖిలపక్షం ఏర్పాటు చేసుకొని వివిధ పార్టీ నాయకులకు, తదితర అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

# మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 19 ,( ప్రజాజ్యోతి ):** సోమవారం, నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా, మహిళా సంఘాలకు మంజూరైన 2 కోట్ల 72 లక్షల 16 వేల 714 రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, స్వయం సహాయక సంఘాల మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. బైంసా మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా మహిళా సంఘాలకు మంజూరైన 92 లక్షల 62 వేల 329 రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ లు కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, అధికారులు మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మెప్మా మహిళా సంఘాలకు మంజూరైన 13 లక్షల 22 వేల 827 రూపాయల విలువ గల వడ్డీ లేని రుణాల చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మహిళా సంఘాల సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కాంపౌండ్ హాల్ నిర్మాణానికి ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులు

**భూమి పూజ చేసిన సర్పంచ్ - ఉపసర్పంచ్**

**నేరడిగొండ జనవరి 19 (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల కాంపౌండ్ హాల్ నిర్మాణానికి 10 రు " లక్షల ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులను మంజూరు చేసింది. ఈరోజు కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి పాఠశాల కాంపౌండ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. పాఠశాలకి కాంపౌండ్ హాల్ లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం నిధులను కేటాయించి పాఠశాల కాంపౌండ్ హాల్ నిర్మిస్తున్నందుకు విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల చైర్మన్ కీర్తి గౌడ్,దూర్కి మురళి గౌడ్, టీ. బ్రమ్మం, సార్ల. లస్మన్న, ఏ. చిలకయ్య, పి.మహేందర్, బి. లస్మన్న, మాల. గంగయ్య, అడిల్లు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.





# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

**సోన్, జనవరి 19(ప్రజా జ్యోతి):** మండలం లోని కడ్తాల్ గ్రామం లో ని వేదిక్ పాఠశాలలో సోమవారం రోజున రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. పాఠశాలకు వెళ్లే సమయంలో విద్యార్థులు రోడ్డు దాటే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్ ధరించాలని వారి తల్లిదండ్రులకు చెప్పాలని, ఎన్ హెచ్ హైవే రోడ్డు భద్రత అధికారి స్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మామిళ్ళ లింగయ్య, కరస్పాండెంట్ మామిళ్ళ సంజన, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కు పొన్కల్ అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



**మామడ జనవరి 20 (ప్రజా జ్యోతి)** మామడ మండలంలోని పొన్కల్ గ్రామ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను శాలువాతో సన్మానించి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పొన్కల్ గ్రామ అఖిలపక్షం సభ్యులు మాట్లాడుతూ పోన్కల్ లో గల సదర్మాట్ బ్యారేజీ శ్రీ నాగదేవత పేరు పెట్టాలని, నాగదేవతకు మన జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, శ్రీ నాగదేవత ఆలయం , నూతనంగా ప్రారంభించిన సదరమాట్ బ్యారేజీలో ఆలయ ముంపుకు గురైనట్లు వివరించారు, అలాగే ఇప్పుడు నిర్మించబోయే నాగదేవత ఆలయం సదర్ మట్ బ్యారేజ్ ను అనుకొని ఉంటుందని తెలియజేశారు. మొన్న నిర్మల్లో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి పి నర్సారెడ్డి పేరును పెట్టారని ఆయనకు మండలానికి ఎటువంటి సంబంధం లేదని వీలైనంత తొందరలోనే మళ్లీ ముఖ్యమంత్రి నోట సదర్మాట్ బ్యారేజ్ కు శ్రీ నాగదేవత పేరును ఫైనల్ చేయవలసిందిగా కోరుతూ ఇటు గ్రామ ప్రజలు అటు భక్తులు ఆ బ్యారేజి కి శ్రీ నాగదేవత పేరును పెట్టితే బాగుంటుందని ప్రజలందరూ కూడా పేరు మార్పును కోరుకుంటున్నారని చెలియజేశారు.

# ప్రయాణికుడు హెల్మెట్ తప్పని సారిగా ధరించాలి, సి. ఐ. నాగరాజు.



**మావల జనవరి 20 (ప్రజ్యాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సమావేశ కార్యాలయం ఎదుట రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు, ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదలను దృష్టిలో ఉంచుకొని ద్విచక్ర వాహనం నడిపే వారు కచ్చితంగా హెల్మెట్ వాడాలని,హెల్మెట్ వాడి అమూల్యమైన ప్రాణాలు కాపాడుకోవాలి అని హెల్మెట్ వాడకం వల్ల ప్రమాదాలు తగించవచ్చని సి. ఐ. నాగరాజు మీడియా సమక్షంలో తెలిపారు.